క్లుప్తంగా

సీఎం జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు తగవు

పాలకొల్లు అర్బన్: పేదలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తున్న సీఎం జగన్‌పై కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల అనుచిత వ్యాఖ్యలు చేస్తే వైఎస్సార్ సీపీ శ్రేణులు చూస్తూ ఊరుకోరని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనందప్రకాష్ హెచ్చరించారు. పాలకొల్లు ఏఎంసీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం, జనసేన, కాంగ్రెస్ పార్టీ కుట్రలో షర్మిల పావులా ఇరుక్కుని సీఎం జగన్‌పై లేనిపోని విమర్శలు చేస్తున్నారన్నారు. ఏపీలో జీవం లేని కాంగ్రెస్ పార్టీని బతికిస్తానంటూ ముందుకు రావడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. షర్మిల భర్త బ్రదర్ అనిల్‌కుమార్‌కి విదేశాల నుంచి నిధులు రాకపోవడంతో అప్పులు పాలై ధనాపేక్షతో సీఎం జగన్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ మండల గౌరవాధ్యక్షుడు ఎం.మైఖేల్‌రాజు, పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు గుమ్మాపు పెద్దిరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏనుగుపల్లి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వార్డు సభ్యుడి మృతికి సంతాపం

మొగల్తూరు: మొగల్తూరు వార్డు సభ్యుడు జడ్డు ఆదినారాయణ సేవలను మరువలేవమని సర్పంచ్ పడవల మేరీ తెలిపారు. గ్రామానికి చెందిన 9వ వార్డు సభ్యుడు జడ్డు ఆదినారాయణ ఇటవల అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం పంచాయతీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోణం నర్సింహరావు పాల్గొన్నారు.

బాలలపై బాధ్యత అవసరం

పాలకొల్లు సెంట్రల్: ఆదరణ లేని బాలలపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి వారికి మంచి భవిష్యత్ కల్పించేలని అదనపు జూనియర్ సివిల్ జడ్జి లక్ష్మీ లావణ్య అన్నారు. బుధవారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ లావణ్య మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను రూపుమాపాలన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బీఆర్ఎస్ శేషాద్రి, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వేదాల నాగరాజు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎంఎస్ పల్లవి పాల్గొన్నారు.

3 నుంచి భజరంగదళ్ శిక్షణ



సమావేశమైన భజరంగదళ్ కార్యకర్తలు

యలమంచిలి: మండలంలోని దొడ్డిపట్ల గ్రామంలో ఈ నెల 3,4వ తేదీల్లో భజరంగదళ్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భజరంగదళ్ జిల్లా సహ సంయోజక్ ముత్యాల చంటి తెలిపారు. దొడ్డిపట్ల కేశవస్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం రాత్రి జరిగిన విశ్వ హిందూ పరిషత్, భజరంగదళ్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా అయోధ్యలో బాల రాముని ప్రతిష్ట సందర్భంగా ప్రతి గ్రామంలో అక్షింతల పంపిణీ, దీపోత్సవం విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. దొడ్డిపట్లలో జరిగే భజరంగదళ్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనేవారంతా 3వ తేదీ సాయంత్రానికి దొడ్డిపట చేరుకుంటారని, 4వ తేదీ ఉదయం శిక్షణ ఉంటుందన్నారు. భజరంగదళ్ మండల సంయోజక్ దివి ప్రకాష్ మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీన శివాజీ జన్మదినోత్సవం సందర్భంగా కాంబట్లపాలెం గ్రామం నుంచి అబ్బిరాజుపాలెం గ్రామం వరకు మహిళలచే పాదయాత్ర అబ్బిరాజుపాలెంలో మధ్యాహ్న భోజన అనంతరం అబ్బిరాజుపాలెం నుంచి గంగడుపాలెం, మట్లపాలెం, నారినమెరక, వడ్డిలంక, శిరగాలపల్లి, మేడపాడు, నేరేడుమిల్లి, పెనుమర్రు, కట్టుపాలెం మీదుగా దొడ్డిపట్ల వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఎంవీఆర్ వర్మ, వినుకొండ శివ, గుబ్బల బాబ్జీ పాల్గొన్నారు.

మోటార్ సైకిళ్ల చోరీపై కేసు నమోదు

వీరవాసరం: మోటార్ సైకిళ్ల చోరీకి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని భీమవరం డీఎస్పీ బి.శ్రీనాథ్ బుధవారం తెలిపారు. మడుగు పోలవరం శివారు జొన్నలపాలెం-1 గ్రామానికి చెందిన వేండ్ర వెంకటేశ్వరరావు దఫదఫాలుగా వీరవాసరం, నవుదూరు, నందమూరి గరువు తదితర గ్రామాల్లో 6 మోటార్ సైకిళ్లను దొంగిలించాడు. వీరవాసరం పోలీసులు వాహన తనిఖీలు చేస్తున్న సమయంలో దొంగను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఉంచిన 6 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజపర్చారు.

వివాహితపై అత్యాచారం

భీమవరం అర్బన్: భీమవరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఓ వివాహితను అత్యాచారం చేసిన యువకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తాడేరు గ్రామానికి చెందిన వివాహిత మధ్యాహ్నం సమయంలో బహిర్భూమికి మురుగు కాలువ గట్టు వద్దకు వెళ్లింది. అక్కడ తనను ఆమె ఇంటికి సమీపంలో ఉంటున్న ప్రేమ్‌సాగర్ అత్యాచారం చేయడంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది.

సీఎం జగన్‌తో మహిళలకు ఆర్థిక పరిపుష్టి



తూర్పుపాలెంలో డ్వాక్రా మహిళలను సత్కరించి చీరలు అందిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు, షరిల్మా రెడ్డి



తూర్పుపాలెంలో ఆసరా మనసారా సభకు హాజరైన డ్వాక్రా మహిళలు



తూర్పుపాలెంలో డ్వాక్రా మహిళలకు ఆత్మీయ విందులో వడ్డిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: మహిళలకు ఆర్థిక పరిపుష్టిని కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. వైఎస్సార్ ఆసరా.. మనసారా కార్యక్రమంలో భాగంగా రెండో రోజు బుధవారం తూర్పుపాలెంలో ఆరు వేల మంది డ్వాక్రా మహిళలతో సమావేశాన్ని అట్టహాసంగా నిర్వహించి, సుమారు 10 వేల మంది కార్యకర్తలు, మహిళలకు ఆత్మీయ విందుతో పాటు, చీరలు పెట్టి సత్కరించారు. జిల్లాలో 27 వేల మంది మహిళలకు రూ.1104 కోట్లు వైఎస్సార్ ఆసరాతో రుణమాఫీ చేసిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. ప్రజా సంకల్పయాత్రలో మహిళల దీనావస్థ చూసి చలించిపోయిన సీఎం జగన్ నాలుగు విడతల్లో రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన మాట నిలుపుకున్నారన్నారు. గతంలో చంద్రబాబు ఇచ్చిన మాటను ఏనాడు నిలుపుకోలేదన్నారు. చివరకు పావలా వడ్డీలు సైతం చెల్లించకుండా మొండి చేయి ఇచ్చాడని విమర్శించారు.

రూ.584 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

ఆచంట నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.584 కోట్లతో అభివృద్ధి చేశామని, ప్రతి మహిళకూ సంక్షేమాన్ని అందించామని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మహిళల నుంచి వస్తున్న ఆదరణ చూసి మాజీ మంత్రి పితాని ఉలిక్కిపడుతున్నారని విమర్శించారు. వైఎస్సార్ ఆసరా సంబరాలు ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహిస్తుందని, నియోజకవర్గంలో ఓ అడుగు ముందుకేసి ఇచ్చిన మాటకు కట్టుబడి తోబుట్టువులకు చీర అందిస్తూ, పుట్టింటి వద్ద ఇస్తున్నట్లుగా ఆత్మీయ విందు ఇస్తుంటే పితాని, వారి అనుచరులు మహిళలకు ఫోన్ చేసి బెదిరిస్తున్నారని మండిపడ్డారు. డ్వాక్రా మహిళలను కించపరిచే విధంగా పితాని వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఓటమి తప్పదని తెలిసిన పితాని దుష్ప్రచారానికి, పుకార్లకు తెరతీశారన్నారు. నాలుగేళ్లు కనబడని పితాని నేడు ప్రజల వద్దకు వెళ్లి నాటకాలాడుతున్నారన్నారు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మేడపాటి షర్మిలా రెడ్డి మాట్లాడుతూ మనసున్న మారాజు శ్రీరంగనాథరాజు అని కొనియాడారు. సొంత ఖర్చులతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ప్రతిపక్ష నాయకుడు ఏనాడు ఒక్క పైసా ఖర్చు చేసిన దాఖలాలు లేవన్నారు. కమ్యూనిటీ భవనాలకు, కరోనా సమయంలో ప్రజలకు సొంత ఖర్చుతో అండగా నిలిచిన శ్రీరంగనాథరాజుకు బాసటగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ గుబ్బల తమ్మయ్య, ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, పెనుమంట్ర మండల జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణీ, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టరు మామిడిశెట్టి కృష్ణవేణి, ఏపీ ఉమెన్ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టరు బొక్కా అరుణ, సర్పంచ్‌లు కోట సరోజినీ, మట్టా కుమారి, చుట్టుగుళ్ల పూర్ణిమ, గణేషుల శేషవేణి గొట్టుముక్కల సోనీయా రాణి, గుబ్బల ఉషా రాణి, గుడాల శిరీష, ఇళ్ల చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ అవసరాలకు ఆసరా



వైఎస్సార్ ఆసరా నా కుటుంబ అవసరాలకు ఉపయోగపడింది. కరోనా వంటి కష్ట సమయంలోనూ జమ చేయడంతో కుటుంబం గడవడానికి ఉపయోగపడింది. గత పాలకులు హామీ ఇచ్చి విస్మరించినా, సీఎం జగన్ మాట నిలబెట్టుకొని రుణమాఫీ చేశారు.

– కుసుమే సూర్యలక్ష్మి, కోడేరు

వ్యాపార అభివృద్ధికి పెట్టుబడి



వైఎస్సార్ ఆసరాలో సీఎం జగన్ ఖాతాల్లో జమచేసిన నగదు కిరాణా వ్యాపారం అభివృద్ధికి ఉపయోగ పడింది. రూ.48 వేలు రుణమాఫీ చేసారు. కిరాణా వ్యాపార వృద్ధికి వాడుకోవడంతో ఆదాయం పెరిగింది.

– కుక్కునూరి వెంకట పద్మావతి, వల్లూరు

పిల్లల ఫీజుకు ఆసరా



వైఎస్సార్ ఆసరా ద్వారా వచ్చిన రుణమాఫీ పిల్లల ఫీజులకు ఉపయోగపడింది. రుణమాఫీతో పాటు సీఎం జగన్ అందించిన అమ్మ ఒడి సొమ్మును ఫీజులకు కేటాయించడంతో కుటుంబంలో ఖర్చుల నుంచి ఉపశమనం కలిగింది. సీఎం జగన్ మహిళలకు అండగా నిలుస్తున్నారు.

– కుసుమే ఆశారాణి, తూర్పుపాలెం

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

పెనుగొండ: ఇంటర్మీడియెట్ పరీక్షలకు సర్వం సిద్ధ చేసినట్లు పెనుగొండ ఎస్వీకేపీ అండ్ పితాని వెంకన్న జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొల్లి వెంకట రామ సూర్యనారాయణతెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మార్చి 1 నుంచి ప్రథమ సంవత్సర విద్యార్థులకు, 2 నుంచి ద్వితీయ సంవత్సర విద్యార్థులకు పరీక్షలు ప్రారంభమవుతాయన్నారు. ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఫిబ్రవరి 11 నుంచి 20 వరకూ ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయన్నారు. ఒకేషనల్ విద్యార్థులకు ఫిబ్రవరి 5 నుంచి 20 వరకూ ప్రాక్టికల్స్ జరుగుతాయన్నారు. అదేవిధంగా ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఫిబ్రవరి 2న నైతికత–మానవ విలువలు, 3న పర్యావరణ విద్యపై పబ్లిక్ పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకూ జరుగుతాయన్నారు. వీటిలో ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు తప్పనిసరిగా ఉత్తీర్ణత కావాలన్నారు. వీటిలో ఉత్తీర్ణత అయిన వారికే ఇంటర్ సర్టిఫికెట్ జారీ అవుతుందన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేత



చెరుకువాడలో విద్యార్థులకు ట్యాబ్‌లు అందిస్తున్న నాయకులు

పెనుగొండ: రాష్ట్రంలో విద్యార్థులను తీర్చిదిద్ది పోటీ ప్రపంచంలో ముందంజ వేయించడానికి, సీఎం జగన్ పోటీతత్వాన్ని పెంపొందింపజేస్తున్నారని ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద) అన్నారు. బుధవారం చెరుకువాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు పోడూరి గోవర్ధన, ఎంపీటీసీ మద్దింశెట్టి లక్ష్మీ, ఎస్సీ సెల్ మండల కన్వీనరు పలివెల శ్రీను, ఎంఈఓ పి.రామకృష్ణ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం



మల్లవరంలంకలో తాగునీటి పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. బుధవారం నరసాపురం మండలం మల్లవరం లంక గ్రామంలో రూ3.40 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. రూ.2.70 కోట్లతో నిర్మించిన మల్లవరం– కొప్పర్రు, వెలివెల ఆర్‌అండ్‌బీ రహదారి, రూ.15 లక్షలు జిల్ల పరిషత్ నిధులతో నిర్మించిన గ్రావెల్‌రోడ్డు, రూ.35 లక్షల జేజేఎం నిధులతో నిర్మించిన రక్షిత మంచినీటి సరఫరా పైపులైను పనులకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లవరం లంక గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశామన్నారు. మల్లవరం మీదుగా కొప్పర్రు వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారి రూ.21.70 కోట్లుతో రైతులకు ఉపయోగపడేలా రూ.15 లక్షల జిల్లా పరిషత్ నిధులతో నిర్మించిన గ్రావెల్ రోడ్డు, రూ.12 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించామన్నారు. మల్లవరం లంక పంచాయతీ వద్ద రూ.12.80 లక్షలతో చేపట్టే రక్షిత మంచినీటి పథకం పైపులైను నిర్మాణం నకు శంకుస్థాపన చేశామని పేర్కొన్నారు. మల్లవరం లంక గ్రామంలో జల్‌జీవన్ మిషన్ నిధులు రూ.65 లక్షలతో రక్షిత మంచినీరు నిమిత్తం మంజూరు చేయడానికి గతంలో రూ.35లక్షల మొదటి దఫాగా ఇచ్చామని, పనులు జరుగుతున్నాయని ప్రసాదరాజు పేర్కొన్నారు. లిఖితపూడి నుంచి మల్లవరం లంక వరకూ రూ.2 కోట్లతో ఆర్‌అండ్‌బీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసుకున్నామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, ఎంపీపీ మైలాబత్తుల సోని, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు అంద్రాజు చల్లారావు, జిల్లా డీసీసీబీ డైరెక్టర్ జాన్ కెనడీ, గొట్టుముక్కల సుజాత, ఎంపీటీసీ సభ్యురాలు ఇంజేటి మేరీ రత్నం, దొంగ మురళీకృష్ణ, చినమిల్లి చందు, పులఖండం రామకృష్ణ, పోలిశెట్టి గోపినాథ్, మైలాబత్తు శ్రీనివాస్, తిరుమాని కృష్ణంరాజు, పాలా రాంబాబు, మేడిది ప్రభాకర్, తణుకుల రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

జంతు సంక్షేమం ఓ సామాజిక బాధ్యత

పాలకొల్లు సెంట్రల్: జంతువుల సంక్షేమం ఓ సామాజిక బాధ్యత అని వాటిపై కృతజ్ఞతాభావంతో మెలగాలని వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మల్లేశ్వరరావు అన్నారు. జంతు సంక్షేమ పక్షోత్సవాల్లో భాగంగా స్థానిక సన్‌షైన్ పాఠశాలలో అవగాహనా సదస్సు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మల్లేశ్వరరావు యానిమల్ రెస్క్యూ టీం మనీష్ గౌడ్‌ను సత్కరించారు. జంతువుల పెంపకంపై అవగాహన కల్పించుకోవాలన్నారు.

విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించాలి



విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

పాలకొల్లు అర్బన్: విద్యార్థులకు రుచికరమైన భోజనం వండి పెట్టాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచనలిచ్చారు. పట్టణంలోని అల్లు వెంకట సత్యనారాయణ మునిసిపల్ హైస్కూల్‌ను బుధవారం గుడాల గోపి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం తయారీలో లోటు పాట్లు గుర్తించి నిర్వాహకులను మందలించారు. నిర్వాహకులకు వంట చేయడానికి ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. వంట సక్రమంగా చేయడం లేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు గుడాల గోపి దృష్టికి తీసుకువచ్చారు. నోటికి రుచికరంగా వండితేనే విద్యార్థులు కడుపు నిండా తింటారని, నిర్వాహకులకు తెలిపారు. మరోసారి ఇలా జరగకుండా చూసుకోవాలని పాఠశాల హెచ్‌ఎం ఆర్ విష్ణుమూర్తికి సూచించారు. ఆయన వెంట సీఎస్‌డీటీ సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జ్ యలకల రంగ, పార్టీ నాయకుడు అడబాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పుంతలో ముసలమ్మ జాతర ప్రారంభం

పెనుగొండ: సిద్ధాంతం రజకుల వీధిలోని రజకుల ఆరాధ్యదైవం పుంతలో ముసలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవారికి వెండి తొడుగు, శూలం, ఖడ్గంలు భక్తులు సమర్పించారు. మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఉత్సవాలను ఈ నెల 3న నిర్వహిస్తామని రజక సంఘపెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం 7న భారీ అన్న సమారాధన నిర్వహించనున్నట్లు తెలిపారు.

పనులు మొదలు పెట్టని కాంట్రాక్టర్లపై చర్యలు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ



సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్లు

నరసాపురం: వర్క్ ఆర్డర్లు ఇచ్చి నిర్ణీత సమయం గడిచినా పనులు మొదలు పెట్టని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ హెచ్చరించారు. బుధవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు కాంట్రాక్టర్ల వైఖరిపై ప్రశ్నించారు. దీనికి సమాధానంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ వర్క్ ఆర్డర్ ఇచ్చి ఏడాది గడిచినా పనులు మొదలు పెట్టని కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి వారి పేర్లు బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని కమిషనర్ కె.వెంకటేశ్వరరావును ఆదేశించారు. చైర్‌పర్సన్ అనుమతితో కౌన్సిల్ తీర్మానం లేకుండా అత్యవసరంగా చేస్తున్న పనుల్లో అవకతవకలు జరుగుతున్నాయని స్వతంత్ర కౌన్సిలర్ కోటిపల్లి సురేష్ ఆరోపించారు. ఈ ఆరోపణలను చైర్‌పర్సన్ ఖండించారు. దీనిపై కోఆప్షన్ సభ్యుడు వైకేఎస్ మాట్లాడుతూ అత్యవసర కౌన్సిల్ సమావేశాలు ఇలాంటి సందర్భాల్లో ఏర్పాటు చేసుకుంటే ఇబ్బందులు ఉండవు కదా? అని సూచించారు. టీడీపీ సభ్యుడు పాలూరి బాబ్జి ప్రతిపక్ష వార్డుల్లో అభివృద్ధిపై వివక్ష చూపిస్తున్నారని ఆరోపించారు. వైకేఎస్ ఈ అంశాన్ని తప్పుబట్టారు. వైఎస్సార్‌సీపీ అభివృద్ధిలో అన్ని వార్డులకు ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. అడిదల శ్యామల మాట్లాడుతూ విపక్ష సభ్యులు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని, అన్ని వార్డుల్లో సమానంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. పలు సమస్యలపైవైస్ చైర్‌పర్సన్ కామన నాగిని, సోమరాజు దుర్గాభవానీ, పతివాడ పద్మ, గోరు రమాదేవి, ద్వారా దుర్గాభవానీ, కేసరి రాజు, సిర్రా కాంతమ్మ, వన్నెంరెడ్డి శ్రీనివాస్ ప్రశ్నించారు. సభ్యులు బంతు రాజశేఖర్, బర్రి జయరాజు, కావలి రామసీత, షేక్ అబేదాసుల్తానా, జిలెళ్ల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర విజేతలకు అభినందన



ఆడుదాం ఆంధ్ర విజేతలను అభినందిస్తున్న ఎంపీపీ రావూరి వెంకటరమణ

యలమంచిలి: మహిళలకు స్వేచ్ఛనిస్తే ఏ రంగంలోనైనా రాణిస్తారని ఎంపీపీ రావూరి వెంకటరమణ అన్నారు. ఇటీవల పాలకొల్లు నియోజకవర్గ స్థాయిలో జరిగిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో యలమంచిలి మండల మహిళలు కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ పోటీలలో ప్రథమ విజేతలుగా నిలిచారు. విజేతలను బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ రావూరి వెంకటరమణ మండల ప్రజాప్రతినిధుల సమక్షంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో మహిళలు వంటింటికే పరిమితమయ్యేవారన్నారు. చదువుకు ప్రాముఖ్యత వచ్చిన తరువాత ఉద్యోగాల్లో రాణిస్తున్నారన్నారు. కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర పేరిట గ్రామ స్థాయి నుంచి ఆటల పోటీలు నిర్వహించడం వల్ల గృహిణులు కూడా ధైర్యంగా ముందుకు వచ్చి ఈ పోటీల్లో భాగస్వాములు కావడం ఆహ్వానించదగిన పరిణామం అని అన్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రతిభ కనపరచిన మహిళలు జిల్లా స్థాయిలో కూడా బహుమతులు గెలిచి పాలకొల్లు నియోజకవర్గం పేరును నిలబెట్టాలని ఆమె విజేతలను కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు గొల్లపల్లి శ్రీనివాసరావు, కొప్పాడి శ్రీనుబాబు, మేడపాడు ఎంపీటీసీ దేగల సూర్యప్రభ, ఎంఈఓ కనుమూరి రామకృష్ణంరాజు, పీడీలు రేలంగి రామకృష్ణ, యాండ్ర సత్యనారాయణ, కొయ్యే కిరణ్‌కుమార్, టి.భాస్కర్, కాసా శ్రీనివాస్, సోమాదుల ప్రసాద్, పి.కల్యాణి, టి.మౌనిక, కె.వినాయక తదితరులు పాల్గొన్నారు.

పిచ్చికుక్క దాడిలో పలువురికి గాయాలు

నరసాపురం రూరల్: మండలంలోని సారవ గ్రామంలో బుధవారం పిచ్చికుక్క దాడి చేసి గ్రామానికి చెందిన పలువురిని గాయపర్చింది. గ్రామంలోని ప్రధాన రహదారి వెంబడి ఉదయం 8 గంటల ప్రాంతంలో రహదారి వెంబడి కనబడిన వారందరినీ కరుచుకుంటూ ముందుకు సాగడంతో గ్రామంలో భయాందోళన నెలకొంది. చినసారవ సెంటర్‌లో కోడెల నాగేశ్వరరావు ఇంటి దగ్గర ఉన్న రెండు మేకలను కుక్క గాయం చేసిన అనంతరం అక్కడికి కూతవేటు దూరంలో కడలి దిలీప్, పితాని పెద్దిరాజు, దొంగ నాగేశ్వరరావులతో పాటు తొమ్మిది మందిని కాళ్లపై గాయం చేసింది. గుబ్బల లీలా దుర్గ అనే బాలిక చేతులపై కూడా గాయ పరిచింది. దీంతో కోపోద్రిక్తులైన గ్రామస్తులు పెద్ద ఎత్తున ఏకమై కుక్కను వెంబడించి హతం చేశారు. కుక్క దాడిలో గాయాలపాలైన వారిలో ఐదుగురు ఎల్బీచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ, మరో నలుగురు నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రిలోను చికిత్స చేయించుకున్నట్లు స్థానికులు తెలిపారు.

రోప్ స్కిప్పింగ్ పోటీల్లో భవన్స్ విద్యార్థుల ప్రతిభ

పాలకొల్లు సెంట్రల్: రాష్ట్రస్థాయి 67వ రోప్ స్కిప్పింగ్ పోటీల్లో భారతీయ విద్యా భవన్స్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ నెల 28 ,29 తేదీల్లో భీమవరంలో చింతలపాటి బాపిరాజు ఉన్నత పాఠశాలలో ఈ పోటీలు నిర్వహించారు. అండర్ 14 స్పీడ్ స్ప్రింట్ 30 సెకన్ల విభాగంలో కె. నిఖిల్ కుమార్ తృతీయ బహుమతి, డబుల్ అండర్ స్పీడ్ స్ప్రింట్ విభాగం, డబుల్ టచ్ విభాగంలో కె.చేతన్ హర్ష, ఐ దుర్గా శ్రీ అఖిల్ బంగారు పతకాలు గెలుపొందారు. అండర్–14 బాలికల విభాగంలో స్పీడ్ స్ప్రింట్ అండ్ డబుల్ అండర్ పోటీల్లో ఆర్.విద్యాలక్ష్మీ ప్రణతి రెండు కాంస్య పతకాలు గెలుచుకుంది. అండర్ 17 బాలుర స్పీడ్ అండ్ డబుల్ విభాగంలో ఎం.మోహిత్, ఎం.రోహిత్ రజత పతకం, బాలికల విభాగంలో బి.లక్ష్మీహంస, డబుల్ టచ్ విభాగంలో బి.లక్ష్మీహంసిక, పి.వైష్ణవ్యలు కాంస్య పతకాలను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా విజేతలను స్కూల్ డైరెక్టర్ ఎం ఎస్ ఎన్ మూర్తి, ప్రిన్సిపాల్ డి.భవానీ తదితరులు అభినందనలు తెలియజేశారు.